

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 — 8 పేజీలు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

- వార్త 2లో

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ :

ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల వల్ల ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా అధికారులు ప్రమా దాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో నిర్వహిం చిన 36వ జాతీయ రహదారి భద్రత మాసోచ్ఛావాల కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రేమోన్మాది అరెస్ట్

- గంటల వ్యవధిలోనే నిందితున్ని పట్టుకున్న పోలీసులు
- తనకు దక్కనిది మరెవ్వరికీ దక్కకూడదనే ఘాతకం
- నిందితుడికి తప్పకుండా శిక్ష పడుతుంది
- ఎస్పి విద్యాసాగర్ నాయుడు

- వార్త 2లో

పండుగ తరహాలో...

ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

- టిటిడి జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను పండుగ వాతావరణం తరహాలో ఏర్పాట్లు చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు ఆదేశాల మేరకు టిటిడి జేఈవో

2

కడప నగరపాలక సంస్థలో ఉద్యోగాలకు అర్హత లేదా?

- కడప నగరపాలక సంస్థలో ఉద్యోగాలకు అర్హత లేదా ?
- జీతభత్యం లేకుండా ఉద్యోగం చేస్తున్న వ్యక్తి..
- ఏ ఆఫీసులో లేని విధంగా నగరపాలక సంస్థలో కొత్త సంస్కృతి వెలుగులోకి ..
- పైసలిస్తే కానీ ఫైలు కదలడం లేదంటున్న కాంట్రాక్టర్లు..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :

ప్రభుత్వ కార్యాలయాలలో ఎవరైనా ఉద్యోగం చెయ్యాలంటే అర్హత ఉండాలి.ఉద్యోగిని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమించబడి ఉండాలి. ఇది ప్రభుత్వ కార్యాలయమైన, పాలకవర్గం ద్వారా నడుస్తున్న కార్యాలయమైన అయితే జిల్లా కేంద్రమైన కడపలోని నగర పాలకసంస్థలో కీలకమైన ఇంజనీరింగ్ సెక్షన్‌లోని ఒక సీట్లో మాత్రం ఒక వ్యక్తి అనధికారికంగా ఎవరి అనుమతి, ఏ నియామక పత్రం లేకుండా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యక్తిని నగరపాలక సంస్థలో బాగా పనిచేస్తున్నారన్న నెపంతో గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఒక అధికారి గతంలో అనధికారంగా విధులలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతనికి ఏదో ఒక రూపంలో శాలరీ సర్దుతూ ఉండేవారని సమాచారం.

2

రెవిన్యూ అధికారులు ...

పనితీరు మెరుగుపరచుకోవాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ అధికారులకు రెవెన్యూ చట్టాలపై వర్క్ షాప్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతా యుతంగా, జవాబుదారి తనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరే ట్ లోని సభా భవన్ లో పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో,మండల సర్వేయర్ల తో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రెవెన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించు కోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించ డమే మన బాధ్యత అని తెలియజేశారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం

2

పటిష్టమైన చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై అవసరం మేరకు వేగ నిరోధకాల సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి వారికి ఫైన్ వేయాలని సూచించారు. తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. ప్రజల ప్రాణాల భద్రతే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు జిల్లాలో ప్రమాదాలుజరగకుండా సేఫ్టీ డ్రైవింగ్ చేసిన బస్సు డ్రైవర్లను శాలువాతో సన్మానించారు.

ప్రేమోన్మాది అరెస్ట్

విశాలాంధ్ర – మదనపల్లె : సైకో, ప్రేమోన్మాది యువతిపై యాసిడ్ దాడికి తెగబడిన నిందితున్ని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితునికి కచ్చితంగా శిక్ష పడుతుందని ఎస్పి స్పష్టం చేశారు. శనివారం మదనపల్లె డిఎస్పి కార్యాలయంలో ప్రేమోన్మాది నిందితుడు గణేష్ ను ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి కొండయ్య నాయుడు, సిఐలు ఎస్సైలు అరెస్టు చూపించారు. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ యువతి పై యాసిడ్ దాడి, ఆపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితున్ని గంటల వ్యవధిలో, జిల్లా దాటకుండా పట్టుకోవడం జరిగిందని, నిందితున్ని పట్టుకోవడంలో మా పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని తెలిపారు. మదనపల్లె పట్టణం వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న శంకారపు మురళి కుమారుడు శంకారపు గణేష్ (22) గుర్రంకొండ మండలం, నడిమికండ్రిగ పంచాయతీ, ప్యారంపల్లికి చెందిన జనార్ధన కుమార్తె గౌతమి (22) లు మదనపల్లె లోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుకున్నారని తెలిపారు. అప్పటినుంచి ప్రేమ పేరుతో గౌతమిని సదరు నిందితుడు గణేష్ వేధించేవాడని అయితే ఆమె నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో గౌతమికి తన మేనత్త కుమారుడితో ఈనెల 7వ తేదీన నిశ్చితార్థం కాగా ఫిబ్రవరి 29న వివాహం కానుంది. దీన్ని జీర్ణించుకోలేని గణేష్ తనకు దక్కని గౌతమి మరెవ్వరికీ దక్కకూడదన్న కక్షతో ఆమెపై పగ పెంచుకుని అఘాయిత్యానికి పన్నాగం పన్నాడన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం యాసిడ్ కొనుగోలు చేసి గౌతమి పై దాడి చేసేందుకు శుక్రవారం ఉదయాన్నే ప్రారంపల్లికి చేరుకున్నాడని, గౌతమి ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఇంట్లోకి చొరబడి ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఆపై వెంట తెచ్చుకున్న యాసిడ్ నోట్లో పోసే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించగా ముఖంపై చల్లాడు. అంతేకాకుండా ఇంట్లో ఉన్న కత్తితో ఆమె మెడ, గొంతు, చేతులపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించగా అమెకు రక్త గాయాలయ్యాయి. తనపై గణేష్ దాడిని ప్రతిఘటించిన గౌతమి ప్రాణాలు దక్కించుకుందే కాని తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఫిర్యాదు తీసుకున్న పోలీసులు నిందితుడు కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు సంఘటన జర్గగా, బెంగుళూరు కు పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న నిందితున్ని మధ్యాహ్నం 3 గంటలకు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడిపై నేరం రుజువయ్యేందుకు అన్ని ఆధారాలు సేకరించామని కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. నిందితున్ని గంటల వ్యవధిలో అరెస్టు చేసేందుకు సహకరించిన డి.ఎస్.పి సీఐల ను అభినందించారు.

ఉద్యోగాలకు అర్హత లేదా

(మొదటి పేజీ తరువాయి) ప్రస్తుతం ఇతను జీతం లేకుండా పనిచేస్తున్నారని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఎంతో కీలకమైన సీట్లో ఉంటూ శాలరీ లేకపోయినా పనిచేస్తున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కీలకమైన శాఖలో ఉన్న అనధికార వ్యక్తి ఏదైనా పొరపాటు చేస్తే తాము ఎవరిని అడగాలని కొంతమంది కాంట్రాక్టర్లు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.. పైసలిస్తే కానీ ఫైల్ కదలడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ఈయన టెండర్ వెయ్యడం లోనూ, ఓపెన్ చేయడంలోనూ ఇతని కీలక పాత్ర అయినప్పటికీ ఇటువంటి సీట్లో బాధ్యతతో కూడిన ప్రభుత్వ ఉద్యోగిని నియమిస్తే బాగుం టుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థలో టెండర్ నోటీసులు గతంలో అన్ని దినపత్రి కలకు ఒకదాని తర్వాత ఒకటి రొటేషన్ లో ఇస్తూ ఉండేవారు. ప్రస్తుతం ఎక్కువ మొత్తంలో ఒకే పత్రికకు వస్తున్నాయి. ఎందుకిలా జరుగుతోందని పలు పత్రికల వారు ఆరా తీస్తే ఎవరు పైసలిస్తే వారికి ఎక్కువ టెండర్ నోటీసులు ఇస్తున్నారని తెలిసింది.

అడిషనల్ కమీషనర్ వివరణ...:

ఈ విషయమై కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ రాకేష్ చంద్రను వివరణ కోరగా గత కమిషనర్ పనులు చురుకుగా కావాలని మంచి అనుభవం ఉన్న వ్యక్తి ఆ సీట్లో అవసరమని తాత్కాలికంగా తీసుకున్నామని చెబుతున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం అతని పేరు ఆప్కాస్ లో పెట్టామని త్వరలో అనుమతి వస్తుందని తెలిపారు.

పనితీరు మెరుగుపరచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులపై పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు,చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, పులివెందుల, ల్యాండ్స్ సర్వే ఏడి మురళీకృష్ణ, జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోదండ రాముని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులతో తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని జేఈవో ఛాంబర్ లో శుక్రవారం రాత్రిసమీక్ష నిర్వహించారు.శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 – 15వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జేఈవో సూచించారు. ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలలో ఏప్రిల్ 11వ తేదీన జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం రాష్ట్ర పండుగ లాంటిదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని కోరారు. స్వామివారి ముత్యాల తలంబ్రాలు తయారీ, పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, బ్రహ్మోత్సవాలకు డిప్యూటేషన్ మీద నియమించే అధికారులు, ఉద్యోగులతో పాటు శ్రీవారి సేవకులకు వసతి, ఆహారం ఏర్పాట్లపై ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి, అనుకోకుండా వర్షం వస్తే ఉపశమనం కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండ వేడిమికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేసేందుకు అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.కల్యాణ వేదిక వద్ద భక్తులకు ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్ల ఏర్పాటు, పార్కింగ్, ట్రాఫిక్, ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుత్ అలంకరణలు, అన్నప్రసాదాలు, ముత్యాల తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకుని పారిశుధ్యం ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అవసరమైన మందులు, అంబులెన్సులు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని సూచించారు. త్వరలో కడప జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలను భక్తులు తిలకించేలా ఎస్వీబీసీ హెచ్డీ క్వాలిటీతో నాణ్యమైన ప్రసారాలు చేయాలని, ప్రముఖమైన రోజులలో ప్రత్యక్ష ప్రసారాలు అందించాలన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ సేకరించి సౌకర్యాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అధికారులు ముందస్తుగా తమ శాఖలలో జరుగుతున్న పనులను సమీక్షించుకుని చెక్ లిస్ట్ ప్రకారం చివరి భక్తుడి వరకు సౌకర్యాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు, కల్యాణ వేదిక వద్ద ప్రోటోకాల్ ప్రకారం చెక్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీఈవో శ్రీ గోవింద రాజన్, అన్నప్రసాద ప్రత్యేక అధికారి శ్రీ జి ఎల్ ఎన్ శాస్త్రి, టౌన్ ప్లానింగ్ నిపుణులు శ్రీ రాముడు పాల్గొనగా వర్చువల్ గా శ్రీ గుణ భూషణ్ రెడ్డి, శ్రీ నటేశ్ బాబు ఇతర అధికారులు హాజరయ్యారు.

కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి

- వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య

విశాలాంధ్ర – కడపకార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివా సులురెడ్డి చేసిన ఆరోపణల్లో ఎటు వంటి నిజం లేదని,అవగాహన రాహిత్యంతో మాట్లాడుతు న్నారని వైస్సార్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య మండిపడ్డారు. కడప నగరంలోని వైస్సార్సీపీ కార్యాల యంలో వారుమీడియాసమావేశంలోమాట్లా డుతూ వైస్సార్సీపీ వాళ్ళు ఎవరి అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్ లు కట్టారని, వాటర్ ప్లాంట్ వాడు కొని కరెంట్ బిల్లులు స్కూల్ వాళ్ళు కడుతు న్నారని శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారన్నారు.స్కూల్ వాళ్ళు అబ్జ క్షన్ చెబితే తీసివేశారన్నారని, స్థానిక ప్రజలు మాకు పిర్యాదు చేశా రని,మేము వాటర్ ప్లాంట్ లు తొలగించామని చెప్పడం జరిగింద న్నారు.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడి నదాంట్లో ఒక్కటంటే ఒక్కటి వాస్త వం లేదన్నారు. వాటర్ ప్లాంట్ కు మేమే కరెంట్ బిల్లులు కడుతు న్నా మని,స్కూల్ టీచర్ నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇచ్చారని చూపారు. ఒక మంచి స్థాయిలో ఉండి అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు.

జిల్లాలో బద్వేల్ మార్కెట్ కమిటీ మొదటి స్థానం

విశాలాంధ్ర – అట్లూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ, బద్వేల్ కు సంబంధించి మార్కెటింగ్ శాఖ (ప్రభుత్వము) వారు 180. 00 లక్షల మార్కెట్ ఫీజు ను వసూలు చేయ మని టార్గెట్ ని నిర్దేశించగా శనివారం నాటికి రూ.కోటి 1.81 లక్షల.21 వేల రూపాయలు మార్కెట్ ఫీజును వసూలు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి యం. మురళి తెలిపారు. మార్కెట్ కమిటీ సిబ్బంది అందరూ కష్టపడి ఈ లక్ష్యాన్ని అధిగమించినట్లు కార్యదర్శి మురళి తెలియజేశారు. అనం తరం మార్కెట్ కమిటీ సిబ్బంది కృషి వల్ల ఈ లక్ష్యాలను సాధించ గలిగామని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది గంగసాని. వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ జయంతిని విజయవంతం చేయాలి

- ఛత్రపతి శివాజీ మరాఠీ సేవా సంఘ్ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర – కడపకార్పొరేషన్ : ఛత్రపతి శివాజీ జయంతిని విజయవంతం చేయాలని,ప్రజలకు ఛత్రపతి శివాజీ ప్రత్యేకత పై అవగా హన కల్పించేందుకు ఛత్రపతిశివాజీ మరాఠా సేవా సంఘ్, ఛత్రపతి శివాజీ సంస్థ నిర్వా హకు లు భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జయంతి పుర స్కరించుకుని ఈనెల16వ తేది ఉదయం 7గంటలకుశోభాయాత్ర కడప బిల్టప్ దగ్గర ఉన్న మాతా అంభా భవాని దేవస్థానం మహా రాష్ట్ర మఠం నుండి ప్రారంభం అవుతుందని ఛత్రపతి శివాజీ మరాఠా సేవా సంఘ్, మరియు ఛత్రపతి శివాజీ సంస్థనిర్వాహకులు తెలిపారు. ఈశోభాయాత్ర 2వ గాంధీబొమ్మ, గోకుల్ లాడ్జి, 7 రోడ్స్, యన్.టి.ఆర్. సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, కాగితాలపెంట, నబీకోట్, మరారి వీధి మీదుగా మఠఅంభా భవాని దేవస్థానం మహారాష్ట్ర మఠం నందు యాత్ర ముగింపు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శోభాయాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

బైకు దొంగలు అరెస్ట్

- నాలుగు బైకులు స్వాధీనం

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని బస్టాండ్ వద్ద జనవరి 29 న టు వీలర్ దొంగతనం కావడం జరిగింది. ఫిబ్రవరి 15న శనివారం పోలీసులు సీతారాంపురం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన రవీంద్ర, లాజరయ్య ఇద్దరు వ్యక్తులు దొంగ తనం కాబడిన బైక్ తో కనిపించడం జరిగింది. ఇద్దర్నీ అదుపులోకి తీసుకొన్న పోలీసులు లోతుగా విచారించగా... వీరిద్దరూ జిల్లాలో పలుచోట్ల బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిసింది. గతంలో కడప రిమ్స్ 1, కడప ఆర్ట్స్ కాలేజ్ వద్ద 1, మొన్న మైదుకూరులో జరిగిన సిఎం ప్రోగ్రామ్ వద్ద 1 చొప్పున, పోరుమామిళ్ల బస్టాండ్ వద్ద దొంగ తనం చేసిన బైక్ తో కలిపి మొత్తం నాలుగు బైకులు దొంగతనం చేసి పోరుమామిళ్ల పట్టణా నికి దగ్గరలోని బొప్పాపురం గ్రామం బయట దాచిపెట్టి అమ్ముకోనేం దుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. నాలుగు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. లాజరయ్య అనే వ్యక్తి గతంలో 7 బైకులు దొంగలించి జైలుకు వెళ్లి రావడం జరిగిందని, ఇద్దరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వీరిపై నిఘా ఉంచుతామని సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి శనివారం విలేఖరుల సమావేశంలో చెప్పడం జరిగింది.

19 నుంచి రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ నుంచి అందించనున్న రాయితీ రుణాలకు దరఖాస్తు చేసిన బీసీ, ఈ బీసీలకు ఈనెల 19వ తేదీ నుంచి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీన పోరుమామిళ్ల, రంగసముద్రం, అక్కల్ రెడ్డి పల్లె, సంచర్ల, కొరపాటి పల్లె, ముసల్ రెడ్డి పల్లె, దమ్మనపల్లె, పులివీడు, టీ చల్లగిరిగేల, రాజాసాహెబ్ పేట, సిద్దవరం పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు, 20వ తేదీన టేకురుపేట చిన్న యరసాల, కవలకుంట్ల, తిమ్మారెడ్డి పల్లె, ఎస్వి రామాపురం, గానుగపెంట పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫామ్‌తో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యుత్ ఘాతంతో బాలుడు మృతి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : విద్యుత్ ఘాతంతో బాలుడు మృతి చెందినసంఘటన శనివారం ఒంటిమిట్ట మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ఒంటిమిట్ట మండలం నరవకాటపల్లి పంచాయతీ పరిధిలోని రైల్వే కాలనీలో కిక్కు (11) అనే బాలుడు మృతి చెందాడు బాలుడు తండ్రి పేరు ముత్తుకూరు వెంకటేష్ తల్లి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు బాలుడు మృతితో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

ఘనంగా రిమ్స్ సీఎస్ఆర్ఎంఓ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల రిమ్స్ పరిపాలన విభాగం అందు డిప్యూటీ సి ఎస్ ఆర్ఎంఓ డాక్టర్ గీత పుట్టినరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జి.వి. రమాదేవి మరియు సిఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ రాజేశ్వరి పాల్గొని కేకు కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ సునీత, వైద్యులు మరియు వైద్య సిబ్బంది అందరు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : నగర శివార్లలోని పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ శనివారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ స్థాయి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు సీనియర్ పోలీస్ అధికారులు, ఆయా రంగాల్లో ప్రతిష్టులైన ఫ్యాకల్టీతో ఇస్తున్న ట్రైనింగ్ క్లాసెస్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా, ఓదార్పుతో మాట్లాడి వారికి సాంత్వన కల్పించేలా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం డి.టి.సి లోని కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, బ్యారక్ లను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి లకు సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రం లో జిల్లా ఎస్.పి ఎర్ర చందనం మొక్కను నాటారు. కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఐ శివరాముడు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛదివస్ ర్యాలీ

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : గ్రామపం చాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జరిగిన ర్యాలీ కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె గ్రామ సర్పంచ్ మహేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు పీఎం కుళాయి బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్, ఈఓఆర్డీ టీఏస్ సుబ్బారెడ్డి,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినోద్ కుమార్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, చింతకొమ్మదిన్నె హై స్కూల్ హెడ్మాస్టర్ కె.శోభారాణి, ఏఈ హౌసింగ్ శ్రీనివాసులు, ఏపీఎం రాజు, ఏపీవో రామాంజనే యులు రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రాఘవేంద్ర, రిసోర్స్ పర్సన్ రాఘవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది,హరిత రాయబారులు, స్కూల్ పిల్లలు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో తడి చెత్త, పొడి చెత్త లను హరిత రాయబారుల ద్వారా ఏ విధంగా సేకరిస్తాము వాటిని ఏ విధంగా సపరేట్ చేస్తాము అని ప్రజలకు అవగాహన కల్పించారు.

'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' మన అందరి బాధ్యత

జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. జి.వి. రమాదేవి మరియు ప్రత్యేక పరిపాలన అధికారి రంగస్వామి

విశాలాంధ్ర -కడప : వైఎస్ఆర్ కడప జిల్లాను స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాల్లో తాము కూడా భాగస్వాములమే అని జీజీహెచ్ (రిమ్స్) సూపరింటెండెంట్ డా. జి.వి. రమాదేవి మరియు ప్రత్యేక పరిపాలన అధికారి రంగస్వామి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు... కడప జీజీహెచ్(రిమ్స్) ప్రాంగణంలో సూపరింటెండెంట్ డాక్టర్ జి.వి. రమాదేవి,మరియు ప్రత్యేక పరిపాలన అధికారి రంగస్వామి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది వివిధ విభాగాల వైద్యాధిపతులు మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టారు.ఈ సందర్భంగా జీజీహెచ్ రిమ్స్ పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఆయా మెడికల్ విభాగ అధిపతులు కూడా వారి విభాగాలలో స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దివస్" కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12 మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సేవల్లో ఒకటైన వైద్య రంగంలో తాము కూడా స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగస్వాములై.. తమ వంతు బాధ్యతగా క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అందరి సహకారంతో చేపట్టామన్నారు. జిల్లాలో పరిశుభ్రత పెంపొందించడానికి తమ వైద్య సిబ్బంది మొత్తం.. తప్పనిసరిగా ఈ చెత్త సేకరణ అలవాటు చేసుకుంటామని.. జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో తాము కూడా ప్రధాన భూమిక పోషిస్తామని మెడికల్ స్టాఫ్ అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పరిపాలన అధికారి యు.రంగస్వామి, సిఎస్ఆర్ఎంఓలు డాక్టర్ వై.శ్రీనివాసులు, డా. రాజేశ్వరి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓలు డా.సునీత, డా. గీత,గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్లు మాధురీ లత, శ్రీకాంత, హెడ్ నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా కార్యక్ర మాలు రూపొందించాలని భారత ఆర్మీ సైనికుడు చెరకు నాగేంద్ర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గ్లోబల్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ప్రొఫెషనల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపు తాయన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయిని మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, స్వయం శక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సిఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు.శనివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి బాధితుల నివాసాలకు వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ ను తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో చెక్ లను అందజేశారు. సూరపురాజుపల్లి గ్రామ పంచాయితీ కేంద్రంలో సూరపురాజు రాజేశ్వరి కి రూ 23,9400, పుల్లంపేట మండలంలోని పివిజి పల్లి గ్రామానికి చెందిన కాకర్ల రాజమ్మ కు రూ-1,12,619 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగమాల రఘునాథరెడ్డి, మహేందర్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, గంగరాజు పుష్పలత, సూరపురాజు సుబ్బరాజు, జయరామరాజు, పార్థసారథి, విజయవర్మ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప క్రైం : రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:సర్పంచ్

విశాలాంధ్ర- లక్కిరెడ్డి పల్లి : మద్దిరేవుల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మద్దిరేవుల సర్పంచి తుమ్మల చంద్రమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గ్రామంలోని ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయుటకు గ్రామ అధికారులు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12 మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్తులు తుమ్మల రాధాకృష్ణ, ఏసయ్య, వెంకటరమణ, తిమ్మయ్య, పాఠశాల విద్యార్థులు, సచివాలయం సిబ్బంది విజయకుమారి, ఆశా అరుణ, అంగన్వాడి టీచర్ నాగవేణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో భాగంగా చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న అపరిశుభ్రత పూర్తిగా తొలగించి సిద్దవటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ శనివారం మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి ముఖ్యమైనదని స్వచ్ఛతను పాటిస్తే అనారోగ్య సమస్యలు తగ్గి ఆరోగ్యమైన జీవనం సాధ్యమవుతుందన్నారు.

ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ :రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వినతులను మంత్రివర్యులు స్వీకరించారు. ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

18న ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలి : కమిషనర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో బిసి కార్పొరేషన్ లో రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలందరూ ఈ నెల 18వ తేదీన ఇంటర్వ్యూకు హాజరుకావాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయం నందు హాజరు తప్పక హాజరు కావాలని కోరారు. జమ్మలమడుగు పట్టణ పరిధిలోని అన్ని బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం: ఎంపిడిఓ

విశాలాంధ్ర -మైలవరం : పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యం అని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన మైలవరంలోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్ బ్లూయస్ అసిస్టెంట్ ఇంజనీర్ శివారెడ్డి, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్రెడ్డి,మండల విద్యాశాఖధికారి చిట్టిబాబు, సర్పంచ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటి మిట్టలో శనివారం స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛ్ ఆంధ్ర బ్యానర్ తో ప్లకార్డులతో విద్యార్థులు నినా దాలు చేసు కుంటూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కేఆర్ ఎం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. డాక్టర్ హిమ శ్వేత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ వైస్ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కట్టా యానాదయ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిరోజు మంచినీరు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలకు ప్రతిరోజు నీళ్ల అందించాలన్న ఉద్దేశంతో పైలెట్ ప్రాజెక్టు కింద కడప నగరంలోని 12వ డివిజన్ పకీరుపల్లి ఎస్సీ కాలనీలో శనివారం ప్రయోగాదాత్మకంగా ప్రతిరోజు మంచినీరు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం దనీ. కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిలు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతిరోజు మీ ప్రాంతాలలో మంచినీరు వస్తుందని వాటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకో వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనర్, మనోజ్ కుమార్ రెడ్డి, సిబ్బంది, 12వ డివిజన్ ఇంచార్జి మణి భూషణ రెడ్డి , 8వ డివిజన్ ఇన్చార్జ్ మైనం మల్లికార్జున తెలుగు దేశం పార్టీ నాయకులు గంగి రెడ్డి , వీరయ్య , సుబ్బరాయుడు , హుస్సేన్ , వెంకట రాజు , రమణా రెడ్డి మరియు కార్య కర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

బీసీ సబ్సిడీ లోన్ దరఖాస్తుదారులతో బ్యాంక్ అధికారుల ముఖాముఖి

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం లోన 2024 25 ఆర్థిక సంవత్సరం గాను స్వయం ఉపాధి పథకం బీసీ సంక్షేమ శాఖ కింద వివిధ రకముల సబ్సిడీ లోన్లు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో మంగళవారం 18వ తేదీన ఉదయం 10 గంటలకు గోపవరం మండల పరిషత్ కార్యాలయం నందు బ్యాంక్ అధికారులతో ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు గోపారం మండల అభివృద్ధి అధికారి రామనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ ఆంధ్ర: డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర-కడప : కడపలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము నందు శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు ఆధ్వర్యంలో కార్యాలయము ఆవరణములోని పిచ్చి మొక్కలను, చెత్తా-చెదారమును తొలగించి శుభ్రము చేయడం జరిగినది. కార్యాలయము లోపల మరియు బయట మొక్కలను ఏర్పాటు చేసి సంరక్షించవలెనని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు. మరియు కార్యాలయము ఆవరణములో మొక్కలను నాటడం జరిగినది. ప్రతి విభాగములోని వారు, వారి వారి విభాగము నందు శుభ్రం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ. డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డి.పి.ఎం.ఓ. డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, సర్వలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, ఆర్.బి.ఎస్.కే. డాక్టర్ రమేష్, డి.ఎల్.ఏ.టి.ఓ. డాక్టర్ రవిబాబు, డి.ఎం.ఓ మనోరమ, డెమో భారతి మరియు కార్యాలయ విభాగ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును జయప్రదం చేశారు.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శనివారం కలికిరి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జి అశోక్, ఉపసర్పంచ్ ఆర్ ఎల్లయ్య, రెడ్డివారి యోగేష్ రెడ్డిల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు హెల్మెట్లు, చేతి తొడుగులను, పంపిణీ చేయడం జరిగినదని అన్నారు .అంతేకాకుండా పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగినదని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జమ్మలమడుగు మున్సి పాలిటీ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ మరియు మానవ హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చెత్త పన్ను వేసి గత వైసిపి ప్రభుత్వం దాన్ని తొలగించ లేదన్నారు. చెత్త నుంచి సంపద సృష్టికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్ నాయకులు సింగం నాగేశ్వర్ రెడ్డి, గోన పురుషోత్తం రెడ్డి,నవనీష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల ప్రథమ మహాసభ పోస్టర్ల ను ఏఐటీ యూసీ రాష్ట్ర అధ్యక్షులు బండి రామలింగారెడ్డి, డైరీ కమిటీ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, కడప జిల్లా ఏఐటియూసీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, కడప డివిజన్ నాయకులు నాగిరెడ్డి, ప్రొద్దుటూరు డివిజన్ నాయకులు గొడ్లవీటి నాగరత్నాచారి ఆధ్వర్యంలో కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాంపౌండ్‌లో శనివారం మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో కడప జిల్లా మీటర్ రీడర్స్ అధ్యక్ష, కార్యదర్శులు నాయ కులు షేక్ గఫార్ బాషా, రసపుత్ర కిరణ్‌కుమార్, మీటర్ రీడర్స్ కమిటీ డివిజన్ నాయకులు దక్కా ఓబులేసు, ఎస్వి రమణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సుధాకర్, జమ్మలమడుగు రమణ, కడప డివిజన్ నాయకులు వెంకటేష్, సయ్యద్ బాషా, అరవింద్, హరి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప.నగర శివారులోని కేఎల్ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణం శుభ్రపరిచారు.చెత్తను ఎరివేశారు, కొన్ని మొక్కల్ని నాటారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.రత్నమ్మ మాట్లాడుతూ. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా.కళాశాల విద్యార్థులు పలు కార్యక్రమాలు చేయడం ద్వారా వారికి కూడా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశం కూడా దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధనా,బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: గోపవరం పంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని అన్నారు. మన ఇంటి ముందర పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సర్పంచ్ మోషే, నాయకులు లక్ష్మిరెడ్డి, మండల అధికారులు, పంచాయతీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో

కొనసాగుతున్న అన్నదానం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సంధర్భంగా పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వీటు కేసరి, వెజిటెబుల్ పలావ్, వెజిటెబుల్ కుర్మ, పెరుగన్నం, పచ్చికారం, అరటి పండ్లు అందజేశారు. 1000మందికి మంచి రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించినట్లు చల్లా రాజగోపాల్ తెలిపారు.

కొరపాడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - ముద్దనూరు : మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.భార్గవి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించామని న్యాయవాది బాలాజీ రవికుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు గృహింస చట్టాలు గురించి అవగాహనా నిర్వహించి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కిషోర్ , దిలీప్, ఏ.యస్.ఐ శ్రీనివాసులు, కోర్ట్ కానిస్టేబుల్ గంగాధర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిశుభ్రత కోసమే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్: ఎంపీడీఓ

విశాలాంధ్ర - ముద్దనూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంతో పల్లెలు పరిశుభ్ర వాతావరణంతో పాటుగా అహ్లాదకరమైన రీతిలో ఉంటాయని ఎంపీడీఓ ముకుంద రెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయము నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థులు,స్వయం సహాయక బృందాలు, కూలీలు, ఐసిడిఎస్, అంగన్వాడి వర్కర్లతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసారు, సి.ఐ దస్తగిరి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విస్సీలత పంచాయతీ కార్యదర్శి నరసింహులు,ఎంఈఓ నాగేశ్వర నాయక్, ఉపాధి హామీ ఏపీవో గంగయ్య, మండల విస్తరణాధికారి కే వీరభద్రుడు, వెలుగు ఏపీఎం అపర్ణ, ఏ.ఓ వెంకట కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

రహదారి భద్రత -అవగాహన సదస్సు : ఎస్ఐ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని స్థానిక అంబేద్కర్ గురుకుల కళాశాలలో విద్యార్థులకు వాహన భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇది అందరి బాధ్యత అని ఎస్ఐ చంద్రశేఖర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి అధ్యాపకులు, బసిరెడ్డి, గురురత్నం మనోహర్ ప్రేమ్ కుమార్ తిరుపాల్, పిటీ మహేష్, రాహుల్, అశోక్, విజయ్ తుల్లా, రాహుల్ దేవదాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

దివంగత సునంద ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ శిరిగిరెడ్డి సునంద ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఇక్కడి నిరాశ్రయుల ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం జరిగింది. సునంద తనయుడు చైతన్యకుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దివంగత సునంద పేరిట సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే గేటు సమీపంలోని నిరాశ్రయుల ఆశ్రమంతో పాటు తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ ఆశ్రమంలో వృద్ధ అనాథలకు విందు భోజనం ఏర్పాటు చేయడం గమనార్హం. అంతకుముందు దివంగత సునంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సునంద జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆశ్రమాల్లోని అనాథలు హర్షం వ్యక్తం చేస్తూ దివంగత సునంద ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సునంద భర్త మాజీ సర్పంచ్ ఎస్.శివారెడ్డి, కుమార్తె శివాని, అల్లుడు శరత్‌కుమార్‌రెడ్డితో పాటు ఆడపడుచు కాంతమ్మ, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏఐటీయుసి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రంలో ఈ నెల ఫిబ్రవరి 16,17 తారీఖులలో ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు కోడూరు టౌన్‌లో మయూర హోటల్ వెనుక ప్రాంతంలో బరోడా బ్యాంక్ ఎదురుగా ఎస్ఎఎస్ఎల్ సి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరిగే ఏఐటియుసి అన్నమయ్య జిల్లా మొదటి మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, కార్యదర్శి సాంబశివ, ఉపాధ్యక్షులు పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా మొదటి మహాసభలను రైల్వే కోడూరు కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు ఆహ్వానితులుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్ నాగ సుబ్బారెడ్డి హాజరౌతున్నారన్నారు. జిల్లా మహాసభల సందర్భంగా ఆదివారం ఉదయం 12 గంటలకు చిట్వేల్ రోడ్డులోని గవర్నమెంట్ ఆసుపత్రి నుంచి మహాసభ జరిగే ప్రాంగణం వరకు పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన కొనసాగుతుందన్నారు. మహాసభలో కార్మిక భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు నోసిన యానాదయ్య, తుమ్మల కృష్ణ చైతన్య,దాసరి జయచంద్ర పాల్గొన్నారు.

బుడ్డశనగకు మద్దతు ధర ప్రకటించండి

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నష్టపరిహారం చెల్లించి కర్షకులను ఆదుకోవాలి

వైసీపీ యువజన అధ్యక్షులు మల్లు హరీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన బుడ్డశనగ పంటకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడంతో పాటు మండల కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు మల్లు వెంకట హరీష్‌కుమార్ రెడ్డి కోరారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల కారణంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో బుడ్డశనగ పంట దిగుబడి గణనీయంగా తగ్గి సదరు రైతులకు ఆర్థిక నష్టం సంభవించిన నేపథ్యంలో పంట నష్టపరిహారం కూడా చెల్లించాలని హరీష్ ప్రభుత్వానికి వినతి చేశారు. బహిరంగ మార్కెట్‌లో దళారులు ఇష్టారాజ్యంగా ధరలను నిర్ణయించి అమాయక రైతులను మోసం చేస్తున్నారని హరీష్ గుర్తుచేశారు. క్వింటా రూ.5100 నుండి రూ.5500 వరకు వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం రూ.7వేల నుండి రూ. 7500 వరకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాల ద్వారా శనగలను సేకరించడం ద్వారా రైతులను అప్పుల ఊబి నుండి కాపాడాలని హరీష్ సూచించారు. లేనిపక్షంలో కర్షకులు మరింత అప్పులపాలయ్యే ప్రమాదం ఉందని హరీష్ ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల బాధ తాళలేక చాలా మంది రైతులు బలవన్మరణాలకు ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని హరీష్ గుర్తుచేశారు. రైతన్నల దీన స్థితిని గుర్తించి వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూమిరెడ్డి దివాకర్‌రెడ్డితో పాటు రామాంజనేయులు పాల్గొన్నారు.

బ్రిటీష్ ప్రభుత్వ హయాంలోనే

సిద్దేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన

విశాలాంధ్ర-పులివెందుల: బ్రిటిష్ ప్రభుత్వం పాలనలోనే రాయలసీమ ప్రాంతంలో సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మెకంజీ ఆధ్వర్యంలో రూపకల్పన జరిగిందని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం గురించి పట్టించుకోలేన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి న తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం గురించి పట్టించు కోలేదని గత పది సంవత్సరాలుగా అలుగు నిర్మించాలని రాయలసీమ రైతులు ఆందోళన చేస్తున్నా పాలకులు స్పందించలేదన్నారు. 100 సంవత్సరాల రాయలసీమ రైతుల కల సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రాయలసీమ రైతుల శ్రేయస్సు కోరేవారైతే సిద్దేశ్వరం వల్ల అలుగు నిర్మించాలని కోరుతున్నట్లు, ఆ మేరకు మోదీకి లేఖ కూడా రాస్తామని ఓబులరెడ్డి వెల్లడించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర -జమ్మలమడుగు : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని, ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని జమ్మలమడుగు అర్బన్ సిఐ లింగప్ప పేర్కొన్నారు. శనివారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జమ్మలమడుగు పట్టణంలోని ఎన్.ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్య క్రమంలో, ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం:భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తుందని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం నియోజకవర్గంలో పలువురు పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.4,60, 000 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణా రెడ్డి, దేవగుడి యూత్ నాయకులు సింగం నాగేశ్వర్ రెడ్డి, వంగల నాగేంద్ర యాదవ్, నవనీశ్వర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-చెన్నూరు : డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని అనునిత్యంఅప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆర్థిక నేరాలపై పొదుపుసంఘాలమహిళ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణ ఫిర్యాదు చేయాలన్నారు కెనరా బ్యాంక్ ఎఫ్.ఎల్.సి సి.వీరప్రసాద్ మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక నేరాల పట్ల సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడె వీటినిఅరికట్టగలమన్నారు.

యువతిపైన దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: గురంకొండ మండలంలోని ప్యారంపల్లె లో శుక్రవారం ఉదయం గౌతమి అనే యువతి పైన గణేష్ అనే ప్రేమోన్మాది చేసిన దాడిని సిపిఐ నాయకులు ఖండించారు. సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో మహిళలు పైన,యువతులుపైన ఆఖరికి చిన్న పిల్లలు,ముసలి వారిపైన కూడా వరుసగా దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన పోలీసు అధికారులు, ప్రజా ఉద్యమకారుల పైన పెడుతున్న నిఘా, సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఉన్మాదుల పైన ఎందుకు పెట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి,సూరి, నేషనల్ ఫ్లాగ్ ఫైటర్ ప్రజాపతి పాల్గొన్నారు.

రేవూరి వేణుగోపాల్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రిని కోరిన మాల మహానాడు నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలం రెడ్డి మల్లికార్జున, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్, రాష్ట్ర నాయకులు కొమ్మ ఎల్లయ్య అన్నారు. శనివారం బోయినపల్లిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కేటాయిస్తామని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ యువతకు పిలుపు నిచ్చారన్నారు. అయితే అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని నందలూరు మండలానికి చెందిన యువ నాయకుడు రేవూరి వేణుగోపాల్ విద్యార్థి సంఘం నాయకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ వరకు స్వయం కృషితో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో ఆటుపోట్లను, కేసులను ఎదుర్కొన్న నాయకుడు రేవూరి వేణుగోపాల్ అన్నారు. అటువంటి యువ నాయకుడికి నామినేటెడ్ పదవి కేటాయించాలని మాల మహానాడు తరఫున తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు లను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షులు కొమ్మ చంగల్ రాయుడు, అంబేద్కర్ సేవాసమితి ఉపాధ్యక్షులు చిరంజీవి, సింగర్, రైటర్ నన్ను శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు.

బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం

విశాలాంధ్ర-బద్వేలు : బద్వేలు పట్టణం లోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె. వెంకట సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు సచివాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణం పై అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా నిలవా లని, వ్యర్థాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన పారవేసే విధానాల గురించి అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- పీలేరు : యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పీలేరు మండల ఎస్ హెచ్ జి మెగా రుణమేళ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు 2 కోట్ల రుణాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ చీఫ్ మేనేజర్ పరుశురామ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి మహిళా తీసుకున్న ఋణం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని తెలియజేశారు. పీలేరు మండల ఏపియం జోహార్ బాషా మాట్లాడుతూ మహిళా సంఘాలలో తీసుకున్న రుణాలతో వారి యొక్క జీవనోపాధిని మెరుగు పరచుకొని ప్రతి మహిళా లక్షాధికారి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమణ, ఫీల్డ్ ఆఫీసర్ తేజ రెడ్డి, సీసీలు సంఘమిత్రాలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్రమణ దారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోండి

విశాలాంధ్ర- పీలేరు:: పీలేరు మండలం, దొడ్డిపల్లి గ్రామం సర్వే నెం.470/1లో విస్తీర్ణం ఎ.28.72 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. సదరు గ్రామం బండమీదమాలపల్లి (దళితవాడ)లో భూమి లేని దళితులు తరతరాలుగా కూలీ పనులపైనే ఆధారపడిన దళిత వ్యవసాయ కూలీలు, గ్రామములో కేవలం వ్యవసాయ కూలీ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నటువంటి నిరుపేద మహిళలు వున్నారు. వీరికి పై సర్వే నెంబరు 470/1లో తరముకట్టని గయాలి భూమిని సర్వే చేసి ఒక కుటుంబానికి ఎ.2.50 సెంట్లు గా దళిత పేదలకు పట్టాలు ఇవ్వవలసినదిగా మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ తహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. పైన కనపరచిన సర్వే నెం. 470/1బి, ఖాతా నెం. 792, సర్వే నెం. 470/4, ఖాతా నెం.831 స్థితిమంతులు పేరుతో, బినామీల పేరుతో వున్నవి. పైన కనపరచిన సర్వే నెంబరులో ఎ.3.00 సెంట్లు భూమి అన్యాక్రాంతం చేసి వెంచెర్స్ వేసినారు. కావున పై సర్వే నెంబర్లను, ఖాతా నెంబర్లను రద్దు చేసి భూమి లేని నిరుపేదలకు ఎ.28.72సెంట్లు భూమికి హద్దులు కొలతలు వేసి నిరుపేదలకు ఎ.3.00సెంట్లు భూమి పట్టాలు ఇవ్వవలసినదిగా గుర్రం నారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణ దారులపై శాంతియుత పోరాటాలకు సిద్ధపడ తామని గుర్రం నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు ఐక్యవేదిక రాయలసీమ కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు, జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్, నాయకులు గుర్రం లోకనాదం, గుర్రం రామకృష్ణ, గుర్రం సురేంద్ర, శివ, రామచంద్రయ్య, పల్లం నారాయణ, డి.రమణ, సి.రవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం పట్టణ పరిధిలో ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. స్థానిక వేదాస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, మెప్మా, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొని స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు, మెప్మా సీఓలు లావణ్య, ప్రజ్యోత్ పాల్గొన్నారు.

మద్దతు ధర ప్రకటించాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైతు సంఘం కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పప్పుశనగకు రైతులు ఎకరాకు రూ.20వేల నుండి రూ.30వేల వరకు ఖర్చు చేశారని కుటుంబ ం మొత్తం పంటను కాపాడుకునేందుకు కష్టపడడం జరిగిందని అయితే ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడులు గణనీయంగా తగ్గాయని గుర్తుచేశారు. శనగకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యులు మహానందరెడ్డి, చిన్నపరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌరె ఓబయ్య, నియోజకవర్గ సీపీఐ సమితి సహాయ కార్యదర్శి ఎం.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దివస్ పై ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఎంపీడీవో వెంకటరమణయ్య ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రంతుల్లయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రాజా రామమోహన్‌రెడ్డి, ఏపీఓ జగదీశ్వరి, ఎంఈవో, పశువైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పోట్లదుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం పరిశుభ్రతే ప్రాముఖ్యం

విశాలాంధ్ర-తొండూరు: ఆరోగ్యవంతమైన సమాజం కోసం పరిశుభ్రతే ప్రాముఖ్యమని డాక్టర్ అరివుల్లా పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన స్వచాంధ్ర,స్వర్ణాంధ్ర ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ అరివుల్లా మాట్లాడుతూ ఇంటి నుండి చెత్త ను శుభ్ర మైన పద్ధతిలో నిర్దేశించిన ప్రదేశంలో వేసి కంపోస్టుగా తయారు చేయవచ్చన్నారు. ర్యాలీలో పరిసరాల పరిశుభ్రత - పర్యావరణ భద్రత,సెల్ ఫోన్ వద్దు - మరుగు దొడ్డి ముద్దు. ఇంటిలో వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేద్దాం అంటూ విద్యార్థులు నినా దాలు చేశారు. అనంతరం గ్రామంలో మానవ హారం నిర్వహిం చారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి. .ప్రదీప్, అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ వైద్య,వెలుగు సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది. ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మూడో శనివారం అన్ని పంచాయతీల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు వీరనా రాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి, తహశీల్దార్ దామోదర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్ ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తడి పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-చెన్నూరు : గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నందు ప్రజలకు డోర్ టు డోర్ కలెక్షన్ లో భాగంగా చెత్తను తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి ఇవ్వడం పైన అవగాహన కల్పించారు.అదే విధంగా వివిధ వర్గాల ప్రజలు, ఉద్యోగుల తో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చెపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ విజయ భాస్కర్, ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు, ఇఓ పిఆర్డి సురేష్ బాబు, మెడికల్ ఆఫీసర్ చెన్నారెడ్డి, ఏపీఎం వెంకటేష్,వెలుగు సీసీలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, చెన్నూరు 1,2,3 సచివాలయాల సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ ఆంధ్రా కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్థానిక ఒంటిమిట్ట పల్లె నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తడి చెత్త మరియు పొడి చెత్త పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి అధ్యాపకులు అమరేశ్వర్, మంజు బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-సంబేపల్లె: పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతని ఎంపీడీవో రామచంద్ర, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి

విశాలాంధ్ర-మదనపల్లె : కురువంక పంచాయతీని ఆరోగ్యవంతంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు. శనివారం పంచాయతీ పరిధిలో శ్రీసీతారామ కళ్యాణ మండపం వద్ద స్వాస్థ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఆహారపు అలవాట్లు, వాతావరణ ప్రభావంతో ప్రజలు పలురకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. మానసిక ఆందోళనలతో బీపీ, షుగర్ వ్యాధులకు గురవుతు న్నారన్నారు. కావున ప్రజలు మంచి అలవాట్లతో, ప్రశాంత వాతావరణంలో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన స్వాస్థ ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్, కురువంక జనసేన నాయకులు శ్రీనివాసులు, మహిళ నాయకురాలు లక్ష్మీ, వార్డు మెంబర్ నాగరాజ, చిప్పిలి మాజీ సైనికుడు శివారెడ్డి, చిన్నరాయుడు, ప్రశాంత్ సత్సంగ్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి

విశాలాంధ్ర- రామాపురం : మండలం, లోని నల్లగుట్టపల్లి పంచాయితీ బీసీ కాలనీ లో శ్రీగంగమ్మ దేవత గుడి నిర్మాణానికి శనివారం రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన గంగమ్మగుడి నిర్మాణానికి సంబంధించి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. గుడి నిర్మాణానికి సంబంధించి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధి పీడీ వెంకటరత్నం తాసిల్దార్ రామాంజ నేయులు ఎంపీడీవో జాషువా. అన్ని గ్రామాలటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇంటి స్థలాలు, సాగుభూములు, రేషన్ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య, ట్రేడ్ యూనియన్ నాయకులు వడ్డి జయసింహ, నియోజకవర్గ నాయకులు నెల్లిపల్లి సుబ్బయ్య తదితరులు శనివారం తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ పేదలకు ఇంటిస్థలాలు, సాగు భూములు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని అనేక మార్లు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు ఇచ్చినా ఇంతవరకు అతిగతి లేదన్నారు. పేదల పట్ల చిన్నచూపు చూడటం తగదన్నారు. పేదల సమస్యలు పరిష్కరించని పక్షంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ఉద్దేశ్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రతి శనివారం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే అధికారులతో కలిసి పరిష్కరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుండి సుమారు 300 కు పైగా అర్జీలు రావడంతో వాటిని స్వీకరించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు పట్టాదారు పాసు పుస్తకాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు, ఇళ్ల పట్టాలు, నూతన రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్డు, తాగునీరు సమస్య, కాలువలు, పరిశుభ్రత తదితర సమస్యలపై ఎమ్మెల్యేకి అర్జీల రూపంలో అందజేశారు. అన్ని అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, ఎంపీడీవో తాజ్ మస్రూర్, సిడిపిఓ సుజాత, వివిధ శాఖల అధికారులు, నాయకులు సంగం శ్రీనివాసులు, షంషీర్, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, జంగాల వెంకటరమణ, బీదం గురునాథ్ యాదవ్, కమలామర్రి కృష్ణ, జెసిబి మధుసూదన్ రెడ్డి, చెంద్రాయుడు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన పుట్లూరు నారాయణమ్మ (80 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారులు వెంకటరామి రెడ్డి, అంకాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కుమార్తె ఈశ్వరమ్మ, కోడళ్ళు లక్ష్మీదేవి, అరుణ, శ్రీలతలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు, సన్నిహితులు ఎవరైనా మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయదలచిన వారు 9866727534,7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి నేత్రదానం సేకరించి చూపు కోల్పోయి అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ప్రతి కుటుంబ ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట రెడ్డి, రామ్ నాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

వృద్ధులకు పెన్షన్ సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్ కొత్తగా పొందడానికి వృద్ధులు కు అవకాశం కల్పించాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాద రావు ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత పెన్షన్ మొత్తం 4000రూపాయలు కు పెంచారని ఇది హర్షనీయం అన్నారు. అయితే చాలా మంది పెన్షన్ పొందడానికి సాధికార సర్వే అడ్డంకిగా ఉందని అన్నారు. సాధికార సర్వే కు సంబంధం లేకుండా పెన్షన్ కు దరఖాస్తు చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని అర్హులు కు అవకాశం వస్తుందని కోరారు. ఇప్పటికే వేళ దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయంలో సచివాలయం లొ పెండింగ్ లొ ఉన్నాయని ప్రభుత్వ ఉత్తర్వులు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండలం పెద్ద గోపవరం గ్రామంలో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట గురించి అలాగే హోమ్ కంపోస్టింగ్ గురించి ప్రజా ఆరోగ్య వంటి విషయాలపై అవగాహన కల్పించి, అలాగే చెత్త నుండి సంపద తయారుచేయు కేంద్రం ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామనాథరెడ్డి, ఎక్స్ఛేంజ్ సిఐ సీతరామిరెడ్డి, ఎపిఎం ప్రకాష్, సెక్రటరీ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కోనగవేశ్వరుడి సన్నిధిలో వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండల పరిధిలోని ఇ కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఇ మోట్నూతలపల్లె గ్రామ సమీపంలో వెలసిన కోనగవేశ్వరస్వామి క్షేత్రాన్ని శనివారం టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి సందర్శించారు. ఆలయంలో జరుగుతున్న ధ్వజస్థంభం, నంది విగ్రహం, పార్వతి దేవి, ఆంజనేయ స్వామి, కుమారస్వామి, నవగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన వెంకట్రామిరెడ్డి (బ్రాహ్మణ పల్లి) శివక్షేత్రం లో క్రిష్ణ మందిరం నిర్మాణం కోసం త్వరలో శంకుస్థాపన కార్యక్రమానికి సంకల్పించి నందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ పెద్దలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

బొమ్మిశెట్టి కిరణ్‌ను పరామర్శించిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం : మండలం లోని సుద్దమళ్ళ పంచాయతీ, ఓబుల్ రెడ్డి గారి పల్లెలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్ ను శనివారం రాష్ట్ర రవాణా మరియు యోవజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మిశెట్టి కిరణ్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారని నేడు ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. బొమ్మిశెట్టి కిరణ్ మంచి మెడిసిన్ వాడి త్వరగా కోలుకోవాలని రాష్ట్ర మంత్రి ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - బద్వేలు : రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇది అందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారంరాచపూడి నాగభూషణం కళాశాల, బద్వేల్లో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ అర్బన్ సిఐ రాజగోపాల్ మాట్లాడుతూప్రతి ఒక్కరూ రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం: ఆర్డీవో

విశాలాంధ్ర-సంబేపల్లె: సమగ్ర భూ రీసర్వే తో దశాబ్దాల నుండి ఉన్న భూ వివాదాలు పరిష్కారం అవుతాయని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఎస్ సోమవరం గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎస్ సోమవారం గ్రామంలో 3896 ఎకరాలు సమగ్ర భూ రీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి సర్వే డిపార్ట్మెంట్ గ్రామ బౌండరీలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించినట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 180 ఎకరాలు పట్టా భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుకు ఎల్ పిఎం నెంబర్ కేటాయించాలని జాయింట్ ఎల్ పిఎంలు లేకుండా చూడాలన్నారు. రీ సర్వే తో రైతులకు సంబంధించి భూ వివాదాలను పరిష్కరించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హరికృష్ణ, గ్రామ సర్వేయర్లు రెడ్డి శేఖర్, నవ్య, విఆర్ఓ సౌజన్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం : ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం,లోని నల్ల గుట్టపల్లిలో నూతనంగా నిర్మించే గంగమ్మ గుడి సమీపంలో ఇంకుడు గుంతను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బొట్టు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయి నీటి మట్టం పెరిగేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతల నిర్మించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీరు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయే విధంగా చూడాలన్నారు. ఇలా చేయడం వల్ల భూమిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధి పిడి వెంకటరత్నం ఏపిడి నరేంద్ర కుమార్ రెడ్డి ఎపిఓ పెంచలయ్య క్లస్టర్ ఇంచార్జ్ ఆంజనేయులు ఉపాది సిబ్బంది పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు పథకాలు సాధించిన విద్యార్థి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 13 న శ్రీయోగివేమన యూనివర్సిటీ పరిధిలో హెూరాహెూరీగా జరిగిన 100 మీటర్లు,500 డి మీటర్లు,1000 మీటర్లు స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీసాయిడిగ్రీ కళాశాలలో ఫస్ట్ బీఎస్సీ చదువుచున్న ఎస్ అఫ్రీన్ 3 బంగారు పథకాలు సాదించి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య శనివారం పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో మధ్యప్రదేశ్ లో జరిగినున్న అఖిల భారత స్థాయి స్కేటింగ్ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారన్నారు. బంగారు పథకాలు సాధించిన అఫ్రీన్ ను ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్ పి శ్రీనివాసులు, ఆడపాల శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్ డి పుల్లారావు తదితరులు అభినందించి సత్కరించారు.

వేసవిలో ఉపాధి హామీ కూలీలకు జాగ్రత్తలు పాటించాలి

జిల్లా ఉపాధి డ్వామా పీడీ ఆది శేషారెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన వేసవిని ఉద్దేశించి ఉపాధి కూలీలు జాగ్రత్తలను పాటించే విధంగా చూడాలని జిల్లా ఉపాధి హామీ పథకం డ్వామా పీడీ ఆది శేషారెడ్డి శనివారం మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. అనంతరం వేసవిని ఉద్దేశించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.   అనంతరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పరిశీలించారు. అనంతరం మండలం జరిగిన ఉపాధి పనులలో 18 వ ఉపాధి సామాజిక పనికి బృందం ఈనెల 19వ తేదీన జరుగు ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ లో శనివారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర-స్వేచ్ఛ దివస్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇంటి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు పరిశ్రమలు క్రీడ మైదానాల పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలలో పోగవుతున్న చెత్తను సమర్థవంతంగా తొలగించడమే కాకుండా, తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థాలను వేసి చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని సూచించారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని అన్నారు.అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్ఓ పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రజా దర్బార్

శ్రీనివాసుల రెడ్డి, మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలు ఎమ్మెల్యే కి నేరుగా విన్నవించుకునే అవకాశం లభించడం, అలాగే ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయి అని ప్రజల్లో విశ్వాసం పెరగడం ద్వారా, ఈ ప్రజా దర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ వినుతులను తీసుకువచ్చి ఎమ్మెల్యే కి నేరుగా విన్నవించుకుంటున్నారనితెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా సమస్యల తీవ్రతను బట్టి వెనువెంటనే వాటిపైన చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

భరోసా కార్యక్రమం ద్వారా

విద్యార్థులతో పోలీసులు మమేకం

విశాలాంధ్ర-మదనపల్లె: భరోసా కార్యక్రమం ద్వారా విద్యార్థులతో పోలీసులు మమేకమయ్యే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఎస్పి విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఆయా పరిధిలోని హాస్టల్లు, కళాశాలలకు వారంలో రెండు పర్యాయాలు పోలీస్ అధికారులు వెళ్లి విద్యార్థులతో మమేకమయ్యే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందిస్తున్నా మన్నారు. దీనివల్ల విద్యార్థుల సమస్యలను పోలీసులకు చెప్పుకునే వీలుంటుందన్నారు. అదేవిధంగా ఆయా కళాశాల, హాస్టల్స్ వద్ద డ్రాప్ బాక్సులు పెడుతున్నామని విద్యార్థులు ఏవైనా చెప్పుకోలేని సమస్యలు ఉంటే అందులో చీటీ వేయడం వల్ల పోలీసులు దాని ద్వారా తెలుసుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో ఈవ్ టీజింగ్ నియంత్రించ గలిగాం

జిల్లాలో ఈవ్ టీజింగ్ ను పూర్తిస్థాయిలో నియంత్రించ గలిగామని ఎస్పీ పేర్కొన్నారు. కళాశాలలు, పాఠశాలలు వదిలే సమయంలో పోలీసులు ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయడం ద్వారా ఈవ్ టీజింగ్ సమస్య లేకుండా పోయిందన్నారు. ఇందుకు నిదర్శనమే జిల్లాలో ఏ ఒక్క ఈవ్ టీజింగ్ కేసు నమోదు కాలేదని తెలియజేశారు. ఎద్దైనా ప్రదేశంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నా, పేకాట స్థావరాలు ఉన్నా, ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే నేరుగా తనకే మెసేజ్ పంపవచ్చని ఎస్పీ తెలిపారు. తద్వారా ఆ ప్రాంతానికి పోలీసులు వెళ్లి ఆ నేరాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.

మాలపాటి మలెంకొండయ్యకు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ స్కాలర్ మాలపాటి మలెంకొండయ్యకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈయన తెలుగుశాఖ ఆచార్యులు ఎం.ఎం. వినోదిని పర్యవేక్షణలో 'ఆధునిక కవిత్వం - బహుజన చైతన్యం' లో పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఉపకులపతి మార్గదర్శకత్వంలో నియమితులైన నిపుణుల బృందం మాలపాటి మలెంకొండయ్య సమర్పించిన థీసిస్‌ను పరిశీలించి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ణయించారు. ఈ మేరకు వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు నోటిఫికేషన్ జారీ చేశారు. స్కాలర్ మలెం కొండయ్య రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న అతన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు అభినందించారు. మాలపాటి మలెంకొండయ్య శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు గ్రామానికి చెందినవారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాను స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు డిఆర్ఓ, ఏఓ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలలో మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాలను నిర్వహించారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు కూడా వారి కార్యాలయాలలో స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12 మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.